సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 11, మార్చి 2024 పేజీలు - 8

# చింతపల్లి సాయి సన్నిధిలో మంత్రి ప్రత్యేక పూజలు

## కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అపూర్వ స్వాగతం సాయి ట్రస్ట్ సభ్యులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి ట్రస్ట్ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బాలునాయక్, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు. చింతపల్లి గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రూ.ఒకకోటి 60 లక్షలతో బ్రహ్మోత్సవాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : రూ.ఒకకోటి 60 లక్షలతో బ్రహ్మోత్స వాలు వైభవంగా నిర్వహిస్తామని ఆదివారం ఆలయ ఈవో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు. భక్తులకు కావాల్సిన మౌలిక వసతులు, విద్యుత్ దీపాల అలంకరణ, పూల అలంకరణ, ఆలయ మాడ వీధిలో కళ్యాణ మండప ఏర్పాట్లు, ధార్మిక సంగీత సాహిత్య మహాసభలు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సోమవారం 11వ తేదీ నుంచి ఈ నెల 21.03.2024 తేదీ వరకు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు .11.వ తేదీ ఉదయం 10 గంటలకు విష్వక్సేన ఆరాధన, స్వస్తీవాచనం, రక్షాబంధనం. సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురారోపణము. 12.న ఉదయం 8గంటలకు అగ్నిప్రతిష్ఠ. 11గం టలకు ధ్వజారోహణం, సాయంత్రం 6.30గంటలకు భేరీపూజ, దేవతాహ్వానం,హవనం. 13న ఉదయం అలంకార, వాహన సేవలకు శ్రీకారం చుడతారు. ఉదయం 9గంటలకు మత్స్యావతార అలంకార సేవ, వేదపారాయణం. రాత్రి 7గంటలకు శేష వాహన సేవ. 14.న ఉదయం 9గంటలకు వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి 7గంటలకు హంస వాహన సేవ.. 15.న ఉదయం 9గంటలకు శ్రీకృష్ణాలంకార సేవ రాత్రి 7 గంటలకు పొన్న వాహన సేవ. 16.న ఉదయం 9గంటలకు గోవర్ధనగిరిధారి అలంకార సేవ, రాత్రి 7 గంటలకు సింహ వాహన అలంకార సేవ. 17.న ఉదయం 9గంటలకు జగన్మోహిని అలంకార సేవ, రాత్రి 7గంటలకు అశ్వవాహన సేవ, ఆ నంతరం శ్రీస్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం. 18న ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకారం హనుమంత వాహన సేవ. రాత్రి. 8.45.కి గజావాహన సేవ, స్వామివారి కళ్యాణ మహోత్సవం, 19న ఉదయం 9 గంటలకు, మహావిష్ణు అలంకారం గరుడవహన సేవ, రాత్రి. 8.45.కి దివ్య విమాన రథోత్సవం, 20న ఉదయం10.30.గంటలకు, మహ పూర్ణాహుతి, చక్రతీర్థంసాయంత్రం 7.00 గంటలకుశ్రీ పుష్ప యాగం దేవోతోద్వాసన, దోపు ఉత్సవం 21న ఉదయం 10 గంటలకు, శ్రీస్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి 9 గ.లకు శ్రీస్వామివారికి శృంగార డోలోత్సవం ఉత్సవ సమాప్తి. ఈనెల 11వ తేదీ నుండి వచ్చేనెల 21 తేదీ వరకు ఆలయంలో నిర్వహించే ఆర్జిత సేవలు, సుదర్శననారసింహ హెూమం, నిత్య కళ్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపిన ఆలయ అధికారులు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిఇఓ దొర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ లు గజ్వేల్ రమేష్ బాబు, రఘు, శ్రవణ్ కుమార్, ఈ ఈ రామారావు, ప్రధానార్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదగిరిగుట్టకు రానున్న సిఎం రేవంత్ రెడ్డి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆహ్వానం మేరకు యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రానున్నారు. సోమవారం ఉదయం 9:30నిమిషాలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తారు. వీరితో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు దేవాదాయ, అటవీ శాఖ, మంత్రి కొండ సురేఖ, రోడ్లు భవనాల, సినిమాటోగ్రాఫి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సితక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావులు అలాగే మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డిలు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకొనున్నారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మర్మత్తులు చేపట్టాలని మంత్రికి వినతి

వివరాలు 8లో

# తొగర్రాయిలో ఉత్సవమూర్తుల ఊరేగింపు

కోదాడ, మేజర్ న్యూస్ : తొగర్రాయి గ్రామంలో ప్రాచీన పార్వతీ పరమేశ్వర స్వామి ఆలయంలో వేడుకల్లో భాగంగా ఉత్సవమూర్తులను ఊరేగించారు. వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, నందుల శాస్త్రి, యాదా హనుమంతరావు, సురేష్, జి.ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శ్రీను, సత్యనారాయణ, నర్సయ్య, కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు, గోపి, సులోచనరావు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని హైటెక్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎంఎం హైటెక్ సిమ్మింగ్ పూల్‌ను ముఖ్యఅతిథిగా నలగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతమైన స్థలంలో స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేసి నల్గొండ పట్టణ ప్రజలకు అతి తక్కువ ధరలకే అందుబాటులో తెచ్చిన ఎంఎం హైటెక్ సిమ్మింగ్ పూల్ నిర్వాహకులు మీర్జా మొహమ్మద్ బేగ్ ఆదిల్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. వచ్చే వేసవికాలంలో తమ పిల్లలను ఈత నేర్పించాలని భవిష్యత్తులో ఎటువంటి అనస్పదలకు గురికాకుండా తమ పిల్లలు ఈత నేర్చుకొని ఆత్మరక్షణకు తోడ్పడుతుందని స్విమ్మింగ్ చేయడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని కావున నల్గొండ పట్టణ ప్రజలు ఎంఎం హైటెక్ స్విమ్మింగ్ పూల్‌ను సద్వినియోగపరుచుకొని తమ ఆరోగ్యం పట్ల ఆత్మ రక్షణ పట్ల దృష్టి సాధించాలని కోరారు. అనంతరం స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు మీర్జా మహమ్మద్ బేగ్ ఆదిల్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ట్రైనర్లతోటి సిమ్మింగ్ నేర్పిస్తున్నామని తక్కువ ధరలకే పరిశుభ్రమైన వాతావరణంలో సిమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామని పట్టణ ప్రజలు సద్వినియోగపరచుకొని ఆశీర్వదించాలని తెలి పారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని హైటెక్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. హైటెక్ కాలనీలో గల పలు సమస్యలు ను చైర్మన్ గారికి వివరించారు అనంతరం

మిగతా 2లో

# మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని వివిధ గ్రామాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మునిపంపుల గ్రామంలో10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు, దుబ్బాక గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు, నీర్నెముల గ్రామంలో 05 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు,కొత్తగుడంలో10,లక్షలతో సిసి రోడ్డు పనులకు,బోగారంలో 10లక్షలతో పనులకు, ఎమ్మెల్యే వేముల వీరేశం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్,వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, ఆయాగ్రామల ఎంపిటిసి సభ్యులు మాదూరి జ్యోతి రామచంద్రరావు, గోగు పద్మ సత్తయ్య, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వేంకట్ రాజీరెడ్డి, జినుకల ప్రభాకర్, గంగుల కృష్ణారెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, గుత్తా నర్సింహ్మారెడ్డి, బత్తుల కృష్ణయ్య గౌడ్, గోదాసు పృథ్వీరాజ్, కడమంచి సంధ్య స్వామి, చిల్లర కైలాసం, కూనురు సాయి కూమార్ గౌడ్, గాదె శోభారాణి, ఎండి అక్రమ్, పున్న రమేష్, ఎండి జమీర్థన్ పాల్గొన్నారు.


# దాసరి నమిలిపూర్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి

## 37వ వార్షికోత్సవాలు

## బ్రహ్మోత్సవాలను భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

## ఆలయ ధర్మకర్త గంగిడి వెంకట్ రెడ్డి

డిండి, మేజర్‌న్యూస్, మండల పరదిలోని దాసరి నమిలిపూర్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మార్చి 12 నుండి 16 దరకు ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలను భక్తులు అదిక సంక్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త గంగిడి వెంకట్ రెడ్డి భక్తులకు పిలుపు న్చిచ్చారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతు, 37 వ వార్షికోత్సవాల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, గత 37 సంllరాలుగా ఈ కార్యక్రమాలు స్వామివారి కృపతో ఎంతో గోప్పగా నిర్వహిస్తునామని ఆలాగే ఈ సంllరం నిర్వహించతలపెట్యామని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు, అన్నదాతల సహాకారంతో అన్నదాన కార్యక్రమాలు ఎర్పాటు చేశామని అన్నారు. లయన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ఉచిత కంటి, వైద్య పరిక్షలు, మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరు కాన్నారని భక్తులు అదిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని , కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# శాస్త్రబద్ధమైన జ్ఞానం తెలియకనే మతమాయలో చిక్కుకున్న మానవులు

## ముక్తి మార్గాన్ని చూపే త్రైత సిద్ధాంత గ్రంథాలు

## మూడు గ్రంథాల సారాంశం ఒక్కటే

## కుల, మతాలకు అతీతంగా ఉన్న దేవుడు

## రాయినిగూడెం గ్రామంలో ధర్మ ప్రచారం



కోదాడ (గరిడేపల్లి), మేజర్ న్యూస్ : శాస్త్రబద్ధమైన జ్ఞానం తెలియకపోవడం వలన మనిషి మతమాయలో చిక్కుకపోయాడని ఇందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ సభ్యులు అన్నారు. రాయినిగూడెం గ్రామంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. ఇందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్వారా బ్రహ్మ విద్యా శాస్త్రం వివరంగా బోధించబడిందన్నారు. కుల, మతాలకు అతీతంగా ఉన్న దేవుడిని మానవుడు తెలుసుకునే నిమిత్తం త్రైత సిద్ధాంతం ఆధారంగా బ్రహ్మ విద్యా శాస్త్రం 100 గ్రంథాల రూపంలో అందుబాటులోకి వచ్చిందన్నారు.

***మూడు గ్రంథాల సారాంశం ఒక్కటే***

భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ మూడు గ్రంథాల్లో ఉన్న సారాంశం ఒక్కటేనన్నారు. ఇవి మతగ్రంథాలు కావని, దైవ గ్రంథాలన్నారు. హిందువులు పరమాత్మ అంటే, క్రైస్తవులు యెహోవా (పరిశుద్ధాత్మ) అంటే, ఇస్లాం మతస్తులు అల్లాహ్ అంటారన్నారు. ఎవరు ఎలా పిలిచినా అవి సృష్టికర్త స్థితి, గొప్పతనాన్ని తెలిపే పేర్లు మాత్రమేనన్నారు. దేవుడికి నామ, రూప, క్రియలు లేవన్న విషయం ప్రధానంగా మనం గుర్తుంచుకోవాలన్నారు. త్రైత సిద్ధాంతం ఆధారంగా ప్రబోధానంద యోగీశ్వరులు భాష్యం రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలను దైవ గ్రంథాలుగా భావించి చదివితే దేవుడి జ్ఞానం అర్థమవుతుందన్నారు.

***దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయడం పెద్దతప్పు***

మనకు తెలిసో, తెలియకో సృష్టికర్త అయిన దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయకూడదన్నారు. అణువణువునా వ్యాపించిన దేవుడిని మన దేహం లోపలి నుంచి మాత్రమే తెలుసుకొని, చేరుకోగలుగుతామన్నారు. బయట ఉన్నదంతా ప్రకృతి అన్నారు. బయట ప్రకృతిలో దేవుడిని వెతకడం నిరూపయోగం అన్నారు.

***దేవతలు వేరు, దేవుడు వేరన్న విషయం గుర్తించాలి***

హిందువులు దురదృష్టవశాత్తు కోట్లాది దేవతలను సృష్టించుకొని పూజలు చేస్తున్నారన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతిన్నప్పటికీ సృష్టి మొత్తానికి పెద్ద అయిన దేవుడి విషయంలో సత్యాన్నే ప్రకటించాలని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు చెప్పిన జ్ఞానబోధ ప్రకారం దేవతలు కూడా సాధారణ మనుషుల వలే కర్మానుసారం పాలించబడుతున్నారని గుర్తుచేశారు. దేవతల చేతిలో ఏం లేదన్నారు. సాధారణ పౌరులు మొక్కుతున్న దేవత పురుషుడు అయినప్పటికీ దేవుడు కాదని, దేవత అని మాత్రమే పిలవాల్సి ఉంటుందన్నారు.

***మానవుల మాదిరిగానే కర్మను అనుభవిస్తున్న దేవతలు***

దేవతలు కూడా మానవులు, పశుపక్షాదుల మాదిరిగానే కర్మను అనుభవిస్తూ ఆకలి దప్పులు, అనారోగ్యం, వృద్ధాప్యం, మరణం అనుభవిస్తున్నారని వివరించారు. దేవతలు కూడా దేవుడి జ్ఞానం తెలుసుకొని ముక్తి పొందాలని కోరుకునేవారు ఉన్నారని చెప్పారు. త్రైత సిద్ధాంత గ్రంథాల ద్వారా బ్రహ్మ విద్యా శాస్త్రంపై కొంచెం అవగాహన ఏర్పడితే దేహరథాన్ని కర్మానుసారం నడుపుతున్న ఆత్మ (దేవుడి)ని ఆరాధించడం మినహా బయటి ఆరాధనలు చేయరన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలు మనిషికి ముక్తి మార్గం చూపుతాయనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. దేవుడి దృష్టిలో జీవరాశులన్నీ సమానమే అన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ త్రైత సిద్ధాంత గ్రంథాలు చదివి ఆధ్యాత్మిక ప్రయాణం మొదలుపెట్టాలని కోరారు. ప్రచారంలో జాస్తి శివరామకృష్ణ, ఉల్లి అరుణ, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

***త్రైత సిద్ధాంత భగవద్గీత కొనుగోలు చేసిన చర్చిల నాయకుడు***

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు చర్చిలకు చెందిన చైర్మన్, జిల్లా నాయకుడు, క్రైస్తవ సంఘాల నాయకుడు దుర్గం ప్రభాకర్ స్వయంగా ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యుల వద్దకు వచ్చి త్రైత సిద్ధాంత భగవద్గీత కొనుగోలు చేయడం విశేషం. కుల, మత బేధాలు లేకుండా దేవుడి జ్ఞానాన్ని శాస్త్రబద్ధంగా తెలిపే త్రైత సిద్ధాంత గ్రంథాలు చదవాలని ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు కోరారు.

# స్విమ్మింగ్ ఫూల్‌ను ప్రారంభించిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి

*(మొదటిపేజీ తరువాయి)*

వారు సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఇబ్రహీం, సమీ, సమద్, కొమ్ము శంకర్, దుబ్బా అశోక్, దుబ్బారూప, సరస్వతి, షాహీర్ భాయ్, షామీర్, చాంద్ భాయ్, అఖిల్, సల్మాన్, నదీమ్, రైస్,అనస్, హైటెక్ కాలనీవాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు విడుదల చేయాలి

## సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాంబాబు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు విడుదల చేయాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాంబాబు అన్నారు. ఆదివారం నడిగూడేం మండల కేంద్రం లో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల మండల3వ మహా సభ లో ఆయన మాట్లాడారు.కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల భవన నిర్మాణ కార్మికుల పక్షాన పోరాడుతామన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా తిరుమలేష్, కార్యదర్శిగా చిక్కుళ్ళ ఉపేందర్ తో పాటు మరో 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వల్లెపు శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ పోతంశెట్టిని సన్మానించిన స్నేహితులు



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లను బాల్య స్నేహితులు సాదిక్,అఖిల్ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు తమ బాల్య స్నేహితుడు కాంగ్రేస్ పార్టీలె ఉన్నత పదవులను అధిరోహిస్తు,నేడు భువనగిరి మున్సిపాలిటికి చైర్మన్ కావడం అనందం అని కొనియాడినారు. రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఈరపాక నర్సింహ,ఎండి లాయిక్, అహేమాద్, చిన్న, కళ్యాణ్, ఎండి నెహల్, ఖాన్ అక్బర్,జలీల్ పాల్గోన్నారు.

# ఘనంగా సావిత్రిభాయి పూలే వర్ధంతి

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః

ఆధునిక భారత చరిత్రలో ధృవతార, స్త్రీల విద్యాభివృద్ధికి, వారి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే వర్ధంతి సందర్భంగా వారికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవదళ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతల రెడ్డి ఘన నివాళులర్పించారు.

# శ్రీశైలం సొరంగమార్గం డిండి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం

## రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి







దేవరకోండ మేజర్ న్యూస్: ఆదివారం దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను నిర్మిస్తామని తెలిపారు. డిండి క్రాస్ రోడ్ నుండి మైనంపల్లి వరకు 14 కోట్ల రూపాయలతో రోడ్డు వె డల్పుతో పాటు మరో 40 కోట్ల రూపాయలతో రోడ్డు బాగు చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. నల్గొండ నుండి కొల్లాపూర్ వరకు వయా మల్లెపల్లి, దేవరకొండ, కల్వకుర్తి మీదుగా జాతీయ రహదారిగా మార్చాలని కేంద్ర రవాణా శాఖ మంత్రిని, ప్రధాన మంత్రిని కోరామని, త్వరలోనే ఈ రోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గానికి డిండి ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు కేటాయించి ఉంటే పాలమూరు, నల్గొండ జిల్లాలకు కరువు ఉండేది కాదన్నారు. ఎన్ని వేల కోట్లైనా సరే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటా కంటే ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. దేవరకొండతో పాటు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్, డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ్మా,పిఏసీఎస్ చైర్మన్లు దూదిపాల వేణుధర్ రెడ్డి, జల నర్సింహ్మారెడ్డి, జూలూరు ధనలక్ష్మీ, ఎంపీపీ పార్వతి చందు నాయక్, సిరాజ్ ఖాన్, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ మేజర్ న్యూస్:
మండల కేంద్రంలో భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎల్.వి. శర్మ ఆధ్వర్యంలో హోమం



పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం స్వామివారి రథోత్సవాన్ని గ్రామ ప్రజల నడుమ ఎంతో కోలాహలంగా జరిగింది. శాశ్వత అన్నదాత మర్రిగూడ మాజీ సర్పంచ్ మాన నీలిమ చంద్రశేఖర్, కర్నాటి రాజమణి రామయ్య ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్ల యాద య్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు వెన్నమనేని రవీందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, మర్రిగూడ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు.

# కార్యక్రమాలను విజయవంతం చేయడంలో యాదాద్రి జిల్లా మొదటి స్దానం

## - బుల్లెట్ మాధురి చంద్ర





భువనగిరి మేజర్‌న్యూస్:నారీశక్తి వందన్ యాత్ర, రన్ ఫర్ నేషన్-రన్ ఫర్ మోడీ రెండు కార్యక్రమాలను ఈనెల 4,5 తేదిలలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి సూచనల మేరకు యాదాద్రిభువనగిరి జిల్లాలో విజయవంతంగా నిర్వహించి ,మొదటి స్దానం సంపాదించినందుకుగాను జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్రను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఆదివారం భువనగిరిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ సన్మాన కార్యక్రమమును నిర్వహించారు.

# ఎద్దుల పందాలు ప్రారంభించిన ఎంపీపీ



మేళ్లచెరువు మేజర్ న్యూస్: సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రం నందు మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆదివారం నాడు రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల కబడ్డీ పోటీలను, రాష్ట్రస్థాయి ఎద్దుల పందాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన మేళ్లచెరువు ఎంపీపీ కోట్టే పద్మ సైదేశ్వరరావు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు పారిశ్రామికవేత్త పోషం నర్సిరెడ్డి , వీరారెడ్డి, సీఐ రజిత రెడ్డి, ఎస్ఐ పరమేష్, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడెం వెంకటరాంరెడ్డి, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు......

# రథోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశిస్సులు తీసుకున్న ఎంపీపీ



మేళ్లచెరువు మండల కేంద్రం నందు మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆదివారం రథోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశిస్సులు తీసుకున్న ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శాగం పద్మ గోవిందరెడ్డి, ఐఆర్ఎ పోషం నర్సిరె డ్డి, ఎమ్మార్వో జ్యోతి, ఎస్ఐ పరమేష్, దేవస్థానం చైర్మన్, ధర్మకర్తలు, ఇతర నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# లైటింగ్ ప్రబల ప్రారంభోత్సవం



మేళ్లచెరువు మేజర్ న్యూస్ : మేళ్లచెరువు మండల కేంద్రంలో నిన్న మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు లైటింగ్ ప్రబల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి ముడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మలిరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు.

# కబడ్డీ క్రీడాకారులు, కోచ్‌ల ఆత్మీయ సమ్మేళనం



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : ఎం ఎస్ కళాశాల ఆవరణలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, కోచ్‌లు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జిల్లా ఎస్‌జిఎఫ్ మాజీ సెక్రటరీ కె దీపక్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకుడు తాటికొండ కృష్ణారెడ్డి, రిటైర్డ్ పీడీలు మల్లయ్య, వీరయ్య, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, రిటైర్డ్ టీచర్ జాన్, పంది తిరుపతయ్య, బాగ్దాద్, ముస్తఫా లింగయ్య, ఎస్సై రామసాని రమేష్ బాబు మాట్లాడారు. జానీ, శివ, రఫీ, మట్టారెడ్డి, లింగారెడ్డి, యూసుఫ్, రమణ, మల్లేశ్, శ్రీనివాసరెడ్డి, లింగయ్య, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ వారు పాల్గొన్నారు.

# గుడిబండలో అన్నదానం

కోదాడ, మేజర్ న్యూస్ : గుడిబండ గ్రామంలో అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలను నూతనంగా ఇటీవల ఆవిష్కరించిన సందర్భంగా అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పి భిక్షం, గోపయ్య, అంబేద్కర్, పి ప్రసాద్, పున్నయ్య, వంశీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రముఖ విద్యా వేత్త కాంగ్రెస్ జిల్లా నాయకులు

## మారపల్లి మల్లారెడ్డిని పరామర్శించిన కోమ్మాయిగూడెం యువకులు




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కోమ్మాయిగుడం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ నాయకులు మారేపల్లి మల్లారెడ్డి ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కోమ్మాయిగూడెంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆపదలో ఉన్న వారిని అందుకున్నారు. మారపల్లి మల్లారెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కొమ్మాయిగూడెం యువకులు వెలిమినేడులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మల్లారెడ్డి కోలుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం హైదరాబాద్‌లో మారపల్లి మల్లారెడ్డిని యువకులు కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రాములు, బోయపల్లి శీను, బోయపల్లి రమేష్, బాలగోని శ్రీనివాస్, వీరమల రమేష్, గోపగోని జగన్, బోయపల్లి నాగరాజ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్

# 285వ జయంతి ఉత్సవాలు





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధమంగా మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ బొమ్మ దగ్గర నుండి సిరి ఫంక్షన్ హాల్ వరకు సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లంబాడీల నాయకులు మాట్లాడుతూ కొండల మధ్యన తండాలలో జీవిస్తున్న లంబాడీల జీవితాలను ప్రభావితం చేసిన వ్యక్తి సంతు సేవాలాల్ అని అతనిని కొనియాడినారు. ఇతడు బాల్యం నుంచి వైద్య చింతన మరియు ఇతరుల పట్ల దయాగుణం చూపే వాడని అన్నారు. లంబాడి జాతుల సంస్కృతిని సంప్రదాయాలని కాపాడేటందుకు కృషి చేసినాడు అని అన్నారు. అందువలన అతనిని లంబాడి జాతుల ఆరాధ్య దైవంగా భావిస్తున్నామని తెలిపినారు. చివరగా పలువురు బంజారా నాయకులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజుని సాల్వాలతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ నాయక్, అంబటి రాములు, నాగు నాయక్ శ్రీకాంత్ నాయక్, గిద్దె రామ నరసయ్య, దారా సింగ్ తదితర గిరిజన ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యాకుమార్ యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనం చేసుకొని కొండ కింద గల హమాలీ కార్మికులతో సమస్యల గురించి మాట్లాడి కేంద్ర పథకాల గురించి వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వచ్చే ఎన్నికలలో మరొకసారి నరేంద్ర మోడీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీను, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీను, నియోజకవర్గ కన్వీనర్ చిరిగే శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా కార్యదర్శి కదురి అచ్చయ్య, భోనగిరి శ్యామ్ సుందర్, శివరాత్రి శ్రీశైలం, నల్ల వసుదేవరెడ్డి, జంపాల శ్రీను, సుధగని శివ, బుచ్చిబాబు, కొమ్మరాజుల శ్రీకాంత్, దొమ్మట ప్రభాకర్, వెంకటేష్ గౌడ్, పంతంగి శేఖర్, లెంకలపల్లి శ్రీను, కడునూరి నవీన్, కర్ణ, నరేష్, లక్ష్మయ్య, కర్రె శ్యామ్, సండే శివ, శరత్ రెడ్డి, దొమ్మట నరేష్ రవి చారి తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో

# మురికి నీటి శుద్ధి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన

## జిల్లా కలెక్టర్ హనుమంతు జెడెంగే, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని సిరిపురం గ్రామంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ సహకారంతో మురికినీటిని శుద్ధి చేసి మంచినీటిని అందించే పైలాన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐసిటి డైరెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి - జగన్ మెహన్, ఎంపిటిసి బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తోటి విద్యార్థులకు ఆర్థిక సాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో విద్యను అభ్యసించి అసువులు బాసిన విద్యార్థుల కుటుంబాలకు ఆదివారం పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయలు రామేశ్వరి, రేణుక దేవి, మరియు తోటి విద్యార్థులకు ఆర్థిక సాయం చేసినారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో నల్గొండ అంజి, రవీందర్ రెడ్డి, బండి సైదులు, లక్ష్మి, నేరిటి మల్లేష్, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నేరేటి మల్లేష్ యాదవ్, పందుల రాజు, గుంటూక శాంతి కుమార్, పందుల రాజేష్, పొలగొని భాస్కర్, జిట్టగోని నరేష్, వెంకన్న, స్వామీ, శంకర్, రమేష్, పాల్గొన్నారు.

# బిజెపి మునుగోడు మండల నూతన అధ్యక్షుడిగా పెంబల్ల జానయ్య

## - పార్లమెంట్ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తా

## - ప్రతి కార్యకర్తకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తా

## - కేంద్రంలో నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పార్టీకి శ్రీరామరక్ష



మునుగోడు, మేజర్‌న్యూస్ : బిజెపి మునుగోడు మండల నూతన అధ్యక్షుడిగా పెంబల్ల జానయ్య ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించగా మునుగోడు మండలం చోల్లేడు గ్రామానికి చేసిన పెంబళ్ల జనయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. అనంతరం జానయ్య మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తానన్నారు. మళ్లీ కూడా కేంద్రంలో బిజెపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండిన వరి పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి

నడిగూడేం, మేజర్‌న్యూస్:మండలం లో ఎండిన వరి పొలాలకు ప్రభుత్వం ఎకరానికి 20 వేలు నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలం లోని వేణు గోపాళ్ళపురంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రేఖా తిరపయ్య, సంపత్, పిచ్చయ్య, నరిబాబు సోమలింగం సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆమె జయంతి కార్యక్రమాన్ని జాతీయ ఉపాధ్యాయురాలి దినోత్సవంగా ప్రకటించాలని ఆయన కోరారు అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను నూతనంగా ఏర్పడ్డ అసెంబ్లీ పార్లమెంట్లలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు అదేవిధంగా ఆమె ఆశయాలను తెలుగుదేశం పార్టీ ముందుకు తీసుకు వెళుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అండెం తిరుపతయ్య గౌడ్, మంగళపల్లి వెంకటేశం, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం



ఉద్యోగ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి మాట్లాడుతూ 19వ శతాబ్దం మొదటి భాగంలో మన సమాజంలో ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాటం చేసి ప్రజలను చైతన్యవంతులు చేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని వీరు తన భర్త ప్రోద్బావంతో చదువు నేర్చుకొని తన తోటి మహిళలకు చదువు నేర్పడం కోసం అనేకమైన మహిళా పాఠశాలలను నెలకొల్పి వారిని విద్యావంతులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా నిలదొక్కుకొని సమాజాన్ని చైతన్యం చేసిన ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.

**మోత్కూర్ :** మహిళల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే అని టిఎస్‌యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు ఎ. సత్తయ్య, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేరువేరుగా సావిత్రిభాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా వారి అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు. సావిత్రిభాయి పూలే జీవితం ప్రత ఒక్కరికి ఆదర్శనీయమని ప్రతి మహిళ సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గనగాని నర్సింహా, టీఎస్‌యుటిఎఫ్ ఆత్మకూరు, గుండాల మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, దొర్నం వెంకన్న, సీనియర్ నాయకులు దునుక సోమేశ్వర్, సుబ్రహ్మణ్య శర్మ, తొర్ర ఉప్పలయ్య, గుండా మల్లేష్, దడిపల్లి శ్రీనివాస్, బీసీ నాయకులు పసునూరి యాదయ్య, లాతినేని సోమేశ్వర్, బుంగ యాదయ్య, కానగాని శ్రీను, న ర్సింహ్మా, కృష్ణ, రవీందర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పోలిశెట్టి అనిల్ కుమార్ సేవలు అభినందనీయం

## – చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు





భువనగిరి మేజర్‌న్యూస్ః అతి చిన్న వయస్సు నుండే తన తల్లిదండ్రుల పేరు మీద "పోలిశెట్టి ఫౌండేషన్"ను ఏర్పాటు చేసి పేదలకు తన వంతుగా ఆర్థిక సహాయం కింద రూ॥5వేలను అందించడం గొప్ప విషయం అని భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఈదివారం భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 1,15,16,17వార్డులలోని ప్రజలకు పోలిశెట్టి ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రజలకు మంచినీటి క్యాన్ల పంపిణీ కార్యక్రమమును పోలిశెట్టి పౌండేషన్ అధినేత పోలిశెట్టి అనిల్ కుమార్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని వార్డులోని వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంబించి, ప్రతి ఒక్కరికి మంచి నీటి క్యాన్లను తర చేతుల మీదగా అందించారు. అనంతరం చైర్మన్ మాటలాడుతు పోలిశెట్టి అనిల్ కుమార్ చిన్నతనము నుండి వార్డులో సేవా కార్యక్రమములను నిర్వహించే వారని, ప్రజా జీవితంలోకి అడుగుడిగా కౌన్సిలర్‌గా మరియు గ్రంథాలయ డైరెక్టర్‌గా సేవలు అందించిన వ్యక్తి అని కోనియాడినారు. తన తల్లిదండ్రుల పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక కార్యక్రమములను నిర్వహిస్తున్న తెల్పారు. వార్డులోని ప్రజలకు ఏ కష్టం వయ్యిన అనిల్ కుమార్‌కు చెప్పాలని, అట్టి విషయంనతాను మరియు స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు పోయి పరిష్కరించగలము అని తెల్పారు. ఇక నుండి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం అని తెల్పారు. కాంగ్రేస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమములో బడుగు నర్సింహ, వస్తువుల శ్రీను, చెక్క ముత్యాలు, ఇండి ఆఫీజ్, తీనిష్, పత్తి రమేష్, అభినయ్, సతీష్, సందీప్, మొసీన్, నరేష్, బాలకృష్ణ, సాయి, వసీమ్, బట్టు నరసింగ్, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం

## బీసీ సంక్షేమ సంఘం

## ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం అని బీసీ సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.హరిబాబు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల బీసీల అభ్యున్నతికి పాటు పడుతున్న డి.హరిబాబును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసారు. ఈ సంధర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి హరిబాబును, బీసీ ఐక్య వేదిన అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ లను యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక ఆధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులంతా ఏకమై బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల బీసీలను ఏకం చేయడమే తనముందు ఉన్న కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక యువజన సంఘం అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఐరా రియాలిటీ అధినేత పోశం నర్సిరెడ్డి


## భారీగా తరలివచ్చిన జన సందోహం



మేళ్లచెరువు మేజర్ న్యూస్ ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు జరుగుతున్న మహాశివరాత్రి జాతరలో భాగంగా ఐరా రియాలిటీ, కృషి ఫౌండేషన్ మైహోం సిమెంట్ సహాయ సహకారాలతో నిర్మిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలను పోశం న ర్సిరెడ్డి జానకి, పోశం వీరారెడ్డి పద్మ దంపతులు, సిఐ రజిత రెడ్డి, యస్ఐ పరమేష్ ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పోశం నర్సిరెడ్డి మాట్లాడుతూ మొదటిగా కబడ్డీ క్రీడా గ్రామీణ ప్రాంతాలకే పరిమితమైనదని ప్రస్తుతం గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగిందని ఎల్లప్పుడు కబడ్డీ క్రీడలకు మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వచ్చే సంవత్సరం నాటికి కబడ్డీ కోర్టు, ఎద్దుల పందెం కోర్టులను ఉత్తమ్ కుమార్ రెడ్డి, మై హోం సిమెంట్స్ సహాయ సహకారాలతో శాశ్వత నిర్మాణాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శంకర్ రెడ్డి, గురువారెడ్డి, మంద రవి, నిరంజన్ నాయుడు, నరేందర్, శివలింగరాజు, అవినాష్ సాయి, నాగరాజు, విజయ్ రెడ్డి, మేళ్లచెరువు మండల జెడ్పిటిసి పద్మ గోవింద రెడ్డి, ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రమాద భాధితులకు ఆర్ధిక సహాయం అందజేత

## విజయరాఘవాపురం గ్రామీణ ఉద్యోగ సమైఖ్య ఆధ్వర్యం లో1లక్షా26 వేలు అందజేత



మునగాల, మేజర్‌న్యూస్: ఇటీవల మోతె మండల కేంద్రం లో ఆటో ప్రమాదం లో గాయపడిన, మృతి చెందిన రేపాల, విజయ రాఘాపురం గ్రామాల కుటుంబాల కు విజయ రాఘావాపుర ం గ్రామీణ ఉద్యోగ సమైఖ్య ఆధ్వర్యం లో సంఘం సభ్యుల నుండి సేకరించిన 1లక్షా 26 వేల రూపాయాలను అందజేసారు. ఈ సంధర్బంగా సమైఖ్య అధ్యక్షులు కల్నల్ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతు తమ సంఘం సభ్యుల సహాకారం తో సేకరించిన లక్ష 26 వేలు భాధిత కుటుంబాలకు అందజేసామన్నారు. దీన్ని స్పూర్తిగా తీసుకొని మరి కొందరు సహాయం అందించడానికి ముందుకు రావాలన్నారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన చికిత్స ను అందించాలన్నారు. ఈకార్యక్రమం లో సమైఖ్య వ్యస్థాపక అధ్యక్షులు గుండు నరసయ్య, ఆర్థిక కార్యదర్శి దయాకార్, పోతురాజు నర్సయ్య, సుంకర పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను స్వరాష్ట్రానికి తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన తెలంగాణకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు చెందిన 850 మంది నాలుగో తరగతి ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారని గుర్తు చేశారు. ఈ విషయమై గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనేక మార్లు విన్నవించగా విడతల వారీగా 689 మందిని తీసుకురాగా... మరో 161 మంది ఉద్యోగులు అక్కడే ఉండిపోయారని గుర్తు చేశారు. రెండేళ్ల క్రితమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడ మిగిలిపోయిన వారిని రిలీవ్ చేసిందని, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని విన్నవించారు. ఏపీలో పని చేస్తున్న ఉద్యోగులు కుటుంబాలకు దూరంగా ఆర్థిక ఇబ్బందులతో అనేక బాధలు పడుతున్నారని, వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యోగులలో సచివాలయం ఉద్యోగులను హెచ్ఓడీలకు, హెచ్ఓడీ ఉద్యోగులను జిల్లాలకు పంపించారని తెలిపారు. గత ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించగా సచివాలయం ఉద్యోగులను తిరిగి సచివాలయానికి పంపించి... హెచ్ఓడీ ఉద్యోగులను మాత్రం జిల్లాలోనే ఉంచారని తెలిపారు. దీంతో ఆంధ్రప్రదేశ్ నుంచి స్వరాష్ట్రానికి వచ్చినప్పటికీ దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏపీలో పని చేస్తున్న ఉద్యోగులను, తెలంగాణ జిల్లాలకు బదిలీ చేసిన హెచ్ఓడీ ఉద్యోగులను తిరిగి హెచ్ ఓ డీ లకు తీసుకురావాలని విన్నవించారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేస్తారని సంపూర్ణ విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తూ మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రపంచ కిడ్నీ.. మహిళా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ బైక్ రైడ్

### జెండా ఊపి రైడ్‌ని ప్రాంభించిన, అనిల్ కుమారు ఐపిఎస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ : కిడ్నీ వ్యాధుల గురించి ప్రజలలో చైతన్య కలిగించడానికి ,కిడ్నీ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదనే ఉద్దేశ్యంతో, కిడ్నీల రక్షణే అందరి ప్రధమ ధ్యేయం అనే నినాదంతో మెడికవర్ హాస్పిటల్స్,హార్లీ డేవిడ్సన్ బైకర్స్,ఆదివారం రోజు సంయుక్తంగా బైక్ రైడ్ నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం మెడికవర్ హాస్పిటల్స్,హైటెక్ సిటీ సెంటర్ నుండిప్రారంభించి మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ మీదుగా బేగంపేట మెడికవర్ హాస్పిటల్స్ కి వెళ్లి తిరిగి మెడికవర్ హాస్పిటల్స్,హైటెక్ సిటీ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది బైక్ రైడర్స్ పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిజీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, తెలంగాణ పోలీస్
అనిల్ కుమారు మాట్లాడుతూ.. ప్రజలకు కిడ్నీ వ్యాదులపై ఇటువంటి అవగాహన కార్యక్రమం నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్ వారిని అభినందిస్తున్నాను అన్నారు. డాక్టర్ అనుపమ పండూరు మాట్లాడుతూ,మారిన జీవన శైలి,సరైన పోషకాలు లేని ఆహారం తీసుకోకపోవడం, సమయానికి తినకపోవడం,నీరు ఎక్కువగా తాగకపోవడం,వ్యాయామం చేయకపోవడం కిడ్నీ సమస్యలకు కారణాలవుతున్నాయి.నేటి ఆధునిక జీవితాల్లో మహిళలైతే పని ధ్యాసలో పడిఆరోగ్యం సంగతే మర్చిపోతున్నారు. ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరు స్త్రీలు,పురుషులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల వ్యాధులను ముందుగానే అరికట్టవచ్చు అన్నారు. డాక్టర్ కమల్ కిరణ్
మాట్లాడుతూ, కిడ్నీలు మానవ శరీరంలోని ప్రధాన అవయవాలలో ఒకటి. రక్తాన్ని శుద్ధి చేసి అందులో నుంచి హానికరమైన మలినాలను తొలగించి,తిరిగి శుద్ధమైన రక్తాన్ని శరీరానికి అందించే కీలకపాత్రను కిడ్నీలు పోషిస్తాయి.కిడ్నీ వ్యాధుల పట్ల సరైన అవగాహన లేకపోవడం వలన తొలి దశలో వ్యాధి ని గుర్తించడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడింది. మన దేశ జనాభాలో 10 శాతం మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్నారు. క్రానిక్ కిడ్నీ డిసీజ్ ,జనాభాలో 17.2% మందిని ప్రభావితం చేస్తోంది అన్నారు. మధుమేహం, రక్తపోటు వ్యాప్తికి ప్రధాన కారణాలు, భారతదేశం లో సుమారు 60మిలియన్ల మందికి మధుమేహం ఉందని అంచనా వేయబడింది,ప్రత్యేకంగా కిడ్నీ ఆరోగ్యానికి సంబందించిన ఆహారాన్ని ,శ్రద్ధను పెంపొందించుకునే యోచన చేయాలనీ, 30ఏళ్ళు పై బడిన వారు, బీపీ లేదా షుగర్ ఉన్నవారు ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి కిడ్నీ స్క్రీనింగ్ చేయించుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్




హాస్పిటల్స్ చీఫ్ అఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ దెగ్లూర్కర్, నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ అరుణ్ కుమార్,తెలంగాణ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, సుధీర్ రెడ్డి, సెంటర్ హెడ్ అనూష ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పారామెడికల్ విద్యార్థులు సేవల్లో వైద్య విద్యార్థులతో సరి సమానం....నిమ్స్ డైరెక్టర్ డా.నగరి బీరప్ప



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిమ్స్ మే లో ఆదివారం జరిగిన ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు జాతీయ సదస్సులో నిమ్స్ డైరెక్టర్ డా: నగరి బీరప్ప ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైద్య అనుబంధ విద్యార్థులు విషయ పరిజ్ఞానంలో, సాంకేతిక పరిజ్ఞానంలో వైద్య విద్యార్థులకు ఏమీ తీసిపోరని వారితో సమానంగా సేవలు అందిస్తారనీ వారి సేవలు రోగ నిర్ధారణ, చికిత్సలో ఎంతో విలువైనవనీ కొనియాడారు. వైద్య అనుబంధ వృత్తి నిపుణులకు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉందని, నిపుణులైన సాంకేతిక నిపుణుల కొరత చాలా ఉందని తెలిపారు. మున్ముందు ఈ విభాగాల్లో డిగ్రీ, పీజీ చేసిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య అనుబంధ వృత్తి నిపుణుల మండలి చైర్మన్ డా: విజయ కుమార్ కుతాల, నిమ్స్ రేడియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డా: వై జ్యోత్స్న రాణి పాల్గొని ప్రసంగించారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ తెలంగాణ చాప్టర్ నిర్వహిస్తున్న నిరంతర బోధన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సదస్సులో ఎం ఎన్ జే ఆసుపత్రి డైరక్టర్ డా: జయలత నేతగాని, నిమ్స్ ప్రొఫెసర్ డా: సుజాత పట్నాయిక్, నిమ్స్ రేడియాలజిస్ట్ డా: టి. గణేష్, కిమ్స్ రేడియాలజిస్ట్ డా: జ్వాలా శ్రీ కళ, చెన్నై కి చెందిన డా: మురుగేష్, తిరువనంతపురం కి చెందిన డా: కృష్ణ కుమార్, విజయా డయాగ్నొస్టిక్ కీ చెందిన డా: సుదాన్షు శేఖర్, చైతన్య యూనివర్సిటీ మోహినీ లత, మల్లా రెడ్డి మెడికల్ కాలేజ్ రేవతి ఆర్ముఘం వివిధ అంశాలలో అతిథి ఉపన్యాసాలు చేశారు.సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ అధ్యక్షులు విలాస్ కే భదానే మరియు సెక్రెటరీ జనరల్ శ్రీ జగదీశ్ ఎన్ జగ్తప్, ఉపాధ్యక్షులు సింగరేణి ఆసుపత్రి కి చెందిన ఎస్. యాదవ రెడ్డి తెలంగాణ చాప్టర్ నిరంతర విద్యా కార్యక్రమాలను అభినందించారు. ఈ సదస్సులో తెలంగాణ అధ్యక్షులు దామోదర్ నాయుడు స్వాగత ఉపన్యాసం చేయగా, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ సి ఇ వో, నిమ్స్ కాలేజ్ ఆఫ్ అల్లైడ్ హెల్త్ సైన్సెస్ ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాంకేతిక నిపుణులకు ఎంతో క్రమశిక్షణ అవసరమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలి అని వారికి మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. తెలంగాణ చాప్టర్ నిర్వహించిన ఈ జాతీయ సదస్సులో తెలుగు రాష్ట్రాల నుండి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలల విద్యార్థులు మరియు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 450 మంది రేడియోగ్రఫీ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సుకు నిమ్స్ కి చెందిన ఎం. ఏ. వారిస్ కార్యనిర్వహక కార్యదర్శి గా వ్యవహరించగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా ఎం ఎన్ జే ఆసుపత్రికి చెందిన మహేష్ బసవెని వ్యవహరించారు.

# కింగ్‌కోఠిలోని కామినేని ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ - చైర్మన్ కామినేని సూర్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కింగ్‌కోఠిలోని కామినేని ఆసుపత్రి మహిళలకోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆసుపత్రి చైర్మన్ కామినేని సూర్యనారాయణ పేర్కొన్నారు. మార్చి,8వ తేది రోజునే 300 మందికిపైగా మహిళలు శిబిరానికివచ్చి,ఉచితంగా రక్త పరీక్షలు ,స్కానింగ్ చేసినట్లు ఆయన తెలిపారు. తమ ఆసుపత్రి ఈనెల15వ తేదివరకు మహిళలకు ఉచితంగా అన్ని రకాల టెస్టులు చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని మహిళలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ఆసుపత్రిలో ఉచితంగా మహిళలకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్,కంప్లీట్ మూత్ర పరీక్ష,థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్,గైనకాలజీ కన్సల్టేషన అల్ట్రా సౌండ్,అబ్డోమెన స్కానింగ్‌లు అందుబాటులో ఉన్నాయని,ఈ పరీక్షలు చేయించుకునేందుకు ఫోన్ 7815978159అనే నెంబర్‌కు ఫోన్‌చేసి,అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఎంతో బాగుంటుందని,మహిళల ఆరోగ్యంకోసం కామినేని ఆసుపత్రి ఏప్పటికి ముందుంటుందన్నారు.

# 21వ రోజుకు చేరిన క్రైస్తవుల ఉపవాస ప్రార్థనలు






కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవుల ఉపవాస ప్రార్థనలు 21వ రోజుకు చేరుకున్నాయి. పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఏసయ్య మాట్లాడుతూ క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడ్, ఈస్టర్ పండుగలు జరుపుకోవాలన్నారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, జాన్, మోజెస్, విజయానంద్, గురునాథ్, కోటి, ద్రాక్షవల్లి, కృష్ణవేణి, సునీత, స్రవంతి, శార, రామకృష్ణ, భరత్ కుమార్ పాల్గొన్నారు.

# పంటను కాపాడుకునేందుకు రైతు భగీరథ ప్రయత్నం





కోదాడ, మేజర్ న్యూస్ : పంటను కాపాడుకునేందుకు రైతు భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు. రామలక్ష్మీపురంకు చెందిన శాగంరెడ్డి సత్యనారాయణరెడ్డి తన పంటను కాపాడుకునేందుకు బోరు నుంచి కొద్ది మోతాదులో నీరు వస్తున్నది. ఎండిపోయిన బావిలో టార్పాలిన్లు వేసి బోరు నీటిని బావిలోకి మళ్లించాడు. బావి నుంచి నీటిని పంటకు అందిస్తున్నాడు. నాగార్జున సాగర్ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు నీరు విడుదల చేయాలని రైతు కోరుతున్నాడు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

నాగారం మేజర్ న్యూస్ ః నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి కడారి సోమయ్యకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు, పార్టీకి నష్టం



జరిగే విధంగా గ్రూప్ రాజకీయాలు చేయడం వల్ల కడారి సోమయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని నాగారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే ఎలాంటి పని చేసినా ఎంతటి నాయకులైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటభిక్షం, జాజుల వీరయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రహదారికి శంకుస్థాపన చేస్తున్న విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సంక్షేమం, అభివృద్ధిలో ఆలేరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని ప్రభుత్వ విప్, ఆలేరు స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చొల్లేరు, మర్రిగూడెం, రామాజీపేట, చిన్నకందుకూరు, బాహుపేట, యాసోజిగూడెం, కుమ్మరిగూడెం, మాసాయిపేట గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రహదారి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ గ్రామాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, తోటకూరి అనురాధ, ఎంపీటీసీలు కొక్కలకొండ అరుణ, ఎర్ర పోచయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, నాయకులు నమిలె రాంచందర్, బీమగాని రాములు గౌడ్, సీస మనోహర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్దాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది.

అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, ’స్థాయి’ (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న ’అహం’తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్దాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన ’పాపానికి’ ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***”జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్ఛల జలధితరంగ!”...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ”ప్రతిజ్ఞ” చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ”ఒకే దేశం.. ఒకే భాష” అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

”హిందీ దివస్” సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ”భారత యూనియన్”గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ”ఒకే దేశం ఒకే భాష” అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే.

సూర్య



# ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా పందుల అశోక్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గం ఇంఛార్జిగా పందుల అశోక్ నియమితులయ్యారు. ఆదివారం బాబు జగ్జీవన్ రావ్ భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యా మాదిగ మునుగోడు మండల కేంద్రానికి చెందిన పందుల అశోక్‌ను ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పందుల అశోక్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న ఎమ్మార్పీఎస్ తరఫున పోరాటం చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యాయులు ఋషిపాక నరసింహ మాదిగ, జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందుల పర్వతాలు, పందుల సంపత్ కుమార్, పోల వెంకటేశ్వర్లు, పందుల లింగస్వామి, పోలే రాజు, పందుల అశోక్ కుమార్, తోలకుప్పల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో (2001-2002) విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు చేసిన ఉపాధ్యాయులకు జీవితాంతం రుణపడి ఉంటామని పూర్వ విద్యార్థులు తెలియజేస్తూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బైరెడ్డి వెంకటరెడ్డి పెద్దింటి ప్రశాంత్, తీగల శ్రీలత, బద్దం సరిత, మైపాల్ రెడ్డి, సంతోష్, నాగరాజు, కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్యాంబాబు, యాదగిరి, ఉపేందర్, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

# నేరటి మల్లేష్‌కు ఘన సన్మానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియామకం అయిన మునుగోడు మండలం నేరటోని గూడెం గ్రామానికి చెందిన నేరటి మల్లేష్ యాదవ్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో తన తోటి చదువుకున్న మిత్రులందరూ కలుసుకొని నెరటి మల్లేష్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ,పూల దండవేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతోపాటు చదువుకున్న మా మిత్రుడు రాష్ట్ర స్థాయిలో బిసి సంక్షేమ సంఘంలో ఉన్నత పదవి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మంచి ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు పందుల రాజు, గుంటుక శాంతి కుమార్, నల్గొండ అంజి, పందుల రాజేష్, బండి సైదులు, పొలగోని భాస్కర్, జిట్టగొని శంకర్, జిట్టగొనీ వెంకన్న, నరేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మర్మత్తులు చేపట్టాలని మంత్రికి వినతి

## 20 కిలో మీటర్ల వరకు మర్మత్తు చేయాలి

## సిపిఐ వినతి పత్రం అందజేత



డిండి,మేజర్‌న్యూస్; తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవణాల, సినిమాటోగ్రాపి మంత్రి వర్యులు కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం దేవరకొండ నియోజక వర్గంలో పర్యటించి పలు అబివృద్ధి కార్యక్రమాలకు స్తానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి శంఖుస్తాపనలు చేశారు. ఈ సందర్బంగా జర్గిన కార్యక్రమంలో దేవరకొండ సిపిఐ పక్షాన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మా రెడ్డి, జిల్లా నాయకులు బోడ్డుపల్లి వెంకటరమణ,టి. బుచ్చి రెడ్డి ల ఆద్వర్యంలో దేవరకొండ మండలం పడ్డమట్ పల్లి నుండి, డిండి మండలం కందుకూర్, రామాంతాపూర్, తౌక్లాపూర్, చేర్కుపల్లి వరకు 20 కి.మీ మేరకు రోడ్డు మరమత్తులు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో గత పుష్కరాల సమయంలో రోడ్డుపనులు చేపట్టగా పూర్తిగా చేడిపోయి రవాణ దారులకు తిప్ర ఇబ్బందులు వున్నాయని , కోన్ని చోట్ల ప్రయాణానికి పూర్తిగా పనికి రాకుండా ఇబ్బందులు వున్నందున మంత్రి గారు ఈ ప్రాంతంపై దృష్టి సారించి త్వరితగతిన మర్మత్తులు చేపట్టాని కోరారు. మంత్రిగారు స్పందిస్తు సాద్యమైనంత త్వరలో చేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లా సులోచన, పల్లా రంగా రెడ్డి, మైనోద్దిన్, బోల్లే శైలేశ్, మంజుల, టి. విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# చిరు వ్యాపారులకు గొడుగుల వితరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ పరిసర ప్రాంతంలోని వీధి చిరు వ్యాపారులకు ఎండ నుండి రక్షణ కల్పించేందుకు ఆదివారం గొడుగులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చేపలు అమ్ముకునే వారు ఇద్దరికి, తాళాలు రిపేర్ చేసేవారు, చెప్పులు కుట్టేవారు, మట్టి పాత్రలు అమ్మేవారు, పండ్లు అమ్మేవారు ఇలా ఎండలో పని చేస్తున్న ఆరుగురిని గుర్తించి వారికి గొడుగులు వితరణ చేసినట్లు వారు తెలిపారు. ఎండ తీవ్రత పెరుగుతున్న ఈ తరుణంలో తమకు గొడుగులు ఇచ్చి సహాయం చేసిన లయన్స్ క్లబ్ వారికి లబ్ది దారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ నాగుల్ మీరా, కార్యదర్శి లయన్ ఏలేటి నారాయణ రెడ్డి, కోశాధి కారి లయన్ బందు కృష్ణయ్య, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ సాబాది వెంకట్ రెడ్డి, లయన్ బూరెడ్డి సంజీవ రెడ్డి, లయన్ తీగల గిరిధర్ రెడ్డి, లయన్ నాగం సుదీర్ రెడ్డి, లయన్ షేక్ యాకూబ్ అలీ, లయన్ గిలకత్తుల రామస్వామీ, చురికంటి చంద్రా రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షునిగా రాజేందర్ నాయక్

మర్రిగూడ మేజర్ న్యూస్ : బీజేపీ నూతన మండల అధ్యక్షునిగా పాత్లవత్ రాజేందర్ నాయక్ ఎంపికైనట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల కమిటీతో పార్టీ కార్యాలయంలో సమావేశమై ఎన్నిక ప్రక్రియ నిర్వహించినట్లు సమాచారం.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం వేడుకలు

## పట్టు వస్త్రాలు సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే





రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నిదానపల్లి గ్రామశివారులోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన (చిన్న శ్రీశైలం) మల్లన్నగుట్టపై శనివారం అర్ధరాత్రి శ్రీ భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి వార్ల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ నిర్వహణ కమిటి భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి కళ్యాణానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం బేతోజు సత్యనారాయణ శాస్త్రి అర్చక బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడి మల్లికార్జున స్వామిని ప్రజలు మల్లన్నగా పిలుచుకుంటారు. మల్లన్నస్వామిని నమ్ముంటే ఎలాంటి కష్టాలైన తోలగిపోతాయని భక్తుల ప్రగాడ విశ్వాసం. ఈ సందర్భంగా భక్తులు, దంపతులు నూతన వస్త్రాలను ధరించి కళ్యాణ కార్యక్రమంలో పాల్గోని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పరిసర ప్రాంతాల ప్రజలు మల్లన్నస్వామి మహిమగల స్వామి అని కోలుస్తారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులతో అలయప్రాంగణం కిక్కిరిసింది. అలయ పరిసరాలు శివనామస్మరణలతో మారుమ్రోగాయి. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుండా, సిఐ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ పి.మల్లయ్య పటిష్టబందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, ఎంపీ ఓ.అంజిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నాగిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకట రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, మందడి ఉదయ్ రెడ్డి, కూనురు సాయి కూమార్ గౌడ్, కోండ బుచ్చిబాబుగౌడ్, కోండ మల్లేశంగౌడ్, కొండ శేఖర్ గౌడ్, కొండ సంతోష్ కుమార్, కట్టాగురి ప్రసాద్ బాబు, బొడ్డుపల్లి మహేష్, రాచకొండ యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా బోడిగే అశోక్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీజేపీ జిల్లా కార్యదర్శిగా బోడిగే అశోక్ గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో నూతన కార్యవర్గం ఎన్నుకొగ జిల్లా బీజేపీ కార్యదర్శిగా మునుగోడు మండలంకు చెందిన ఇప్పర్తి గ్రామానికి చెందిన బోడిగే అశోక్ గౌడ్‌ను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ బీజేవైఎం సభ్యులుగా, మండల అధ్యక్షుడుగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పార్టీ గతంలో అవకాశం ఇచ్చిందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం బలోపేతం కోసం తన వంతు భాధ్యత నిర్వహిస్తాను అని తెలపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు అయన ధన్యవాదాలు తెలిపారు.